# 16

# సంఘమునకు ఆవల చూడవలసిన అవసరత సంఘమునకు ఉన్నది

## (1 కొరింథీయులకు 16:1-24)

సంకటములను ఎదుర్కొనుచుండిన కొరింథీ సంఘమునకు వేర్వేరు మందలింపులతోను వందన వచనములతోను పౌలు తన పత్రికను వ్రాయుట ముగించాడు. బైబిల్ గ్రంథము యొక్క ముద్రణలో పత్రికలోని ఈ 16వ అధ్యాయం "వ్యక్తిగత విషయాలు" అని శీర్షికగా సంగ్రహింపబడి వెలువడినది. ఈ విభాగమును వివిధములైన వ్యాఖ్యానములుగా దృష్టించుట గాక ఇతరమైన మరేవిధముగాను పరిగణించుటకు కష్టమైనను, పౌలు కొరింథీ సంఘమునకు వ్రాసిన సంగతులు నేటి సంఘమునకు సహితము అన్వయింపబడదగినవిగానే ఉన్నాయి.

సంఘమును సంబోధిస్తూ తన తుది పలుకులలో, పౌలు వారిని ఐదు విధాలుగా మందలించాడు.

### "ఇతర స్థలములలో నిర్వహింపబడు దేవుని పనుల గూర్చిన చింతగలవారై యుండుడి"

> పరిశుద్ధులకొరకైన చందా విషయమైతే నేను గలతీయ సంఘములకు నియమించిన ప్రకారము మీరును చేయుడి. నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండ ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్థిల్లిన కొలది తనయొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను. నేను వచ్చినప్పుడు, మీరెవరిని యోగ్యులని యెంచి పత్రికలిత్తురో, వారిచేత మీ ఉపకార ద్రవ్యమును యెరూషలేమునకు పంపుదును. నేను కూడ వెళ్లుట యుక్తమైన యెడల వారు నాతోకూడ వత్తురు.
>
> అయితే మాసిదోనియలో సంచారమునకు వెళ్లనుద్దేశించుచున్నాను, గనుక మాసిదోనియలో సంచారమునకు వెళ్లినప్పుడు మీ యొద్దకు వచ్చెదను అప్పుడు మీయొద్ద కొంత కాలము ఆగవచ్చును, ఒకవేళ శీతకాలమంతయు గడుపుదును. అప్పుడు నేను వెళ్లెడి స్థలమునకు మీరు నన్ను సాగనంపవచ్చును. ప్రభువు సెలవైతే మీయొద్ద కొంతకాలముండ నిరీక్షించుచున్నాను, గనుక ఇప్పుడు మార్గములో మిమ్మును చూచుటకు నాకు మనస్సులేదు. కార్యానుకూలమైన మంచి సమయము నాకు ప్రాప్తించియున్నది; మరియు ఎదిరించువారు అనేకులున్నారు గనుక పెంతెకొస్తు వరకు ఎఫెసులో నిలిచియుందును.
>
> తిమోతి వచ్చినయెడల అతడు మీయొద్ద నిర్భయుడై యుండునట్లు చూచుకొనుడి, నావలెనే అతడు ప్రభువు పనిచేయుచున్నాడు, గనుక ఎవడైన అతనిని తృణీకరింపవద్దు. నా యొద్దకు వచ్చుటకు, అతనిని సమాధానముతో సాగనంపుడి; అతడు సహోదరులతో కూడ వచ్చునని యెదురు చూచుచున్నాను.
>
> సహోదరుడైన అపొల్లోను గూర్చిన సంగతి ఏమనగా, అతడీ సహోదరులతో కూడ మీ యొద్దకు వెళ్లవలెనని నేనతని చాల బతిమాలుకొంటిని గాని, యిప్పుడు వచ్చుటకు అతనికి ఎంత మాత్రమును మనస్సు లేదు, వీలైనప్పుడతడు వచ్చును (16:1-12).

16:1-4 వచనములలో సహోదరులు మరియు సహ విశ్వాసుల గూర్చి చింత

ప్రధానాంశమై యున్నట్లు స్పష్టమగుచున్నది. యెరూషలేములో గల పేదవారైన సహ విశ్వాసులకు – కొరింథీయులకు బహు దూరములోనున్నవారును వారికంటె భిన్నమైనవారికి – సహాయము చేయుట ద్వారా కొరింథీ సంఘము సమానత్వము మరియు సహోదరత్వంలో ఒక కార్యశీలకమైన భాగమైనట్లయితే, అప్పుడదొక ఉత్తమమైన సంఘముగా ఎంచబడును. విస్తృతమైన సహోదరత్వంలో వారు ఒక భాగమైయున్నారని ఆలోచించవలసిన అవసరత కొరింథీయులకున్నదని 14:34-36ను బట్టి గ్రహించనగును. కొరింథీ సంఘము ఒక విధమైన వ్యక్తివాదత్వమును అభ్యసించుచుండిన భావమును పౌలు వ్యక్తము చేయుచున్నాడు. స్పష్టంగా, ఇతర సంఘములు చేయుచుండిన పనుల గూర్చి ఆలోచించవలసిన అవసరత వీరికున్నదనుటకు వారికి ఏ హేతువైనను అగుపించలేదు; కానీ వారి ఆలోచనా ధోరణిని వారు మార్చుకొనవలెనని పౌలు ఆశించాడు.

ఇతరుల గూర్చి చింతకలిగియుండుటలో గల ప్రాముఖ్యత – మరి ముఖ్యముగా ఇతర స్థలములలో నశించుచున్నవారి గూర్చిన చింత 5 నుండి 12 వచనములలో కూడ కనబడుచున్నది. 16:5-9లో ఆయన కొరింథులోని క్రైస్తవులను మరొక పర్యాయము సందర్శించునని పౌలు చెప్పుచున్నాడు; కానీ ఇతర స్థలములో ఆయన చేయుచుండినది కూడ ప్రాముఖ్యమైనదని ఆయన నొక్కి వక్కాణించాడు. గనుక వారు పౌలు చేత అశ్రద్ధ చేయబడుచున్నారను అనుభూతి చెందుటకు బదులుగా, ఎఫెస్సులో ఆయనకు అనుకూలమైన "గొప్ప ద్వారము" తెరువబడినదని కొరింథీయులు ఆనందించవలసి యున్నది.

16:10-11లో, తిమోతి సహితము ప్రభువు నిమిత్తమే పనిచేయుచున్నాడని పౌలు సూచించాడు. ఎంతో ఆలస్యము కాకమునుపే అతడు సహోదరులను సందర్శిస్తాడు; కానీ అతడు వారిని సందర్శించిన తరువాత, అతడు ప్రయాణంచేసి ముందుకు వెళ్లి ప్రభువు నిమిత్తము మరొక చోట ప్రయాసపడగలుగునట్లు వారు అతనికి సహాయ సహకారములను అందించవలెను. దీనికి భిన్నంగా, ఈ సమయంలో కొరింథీ సంఘములో పరిచర్య ధర్మము జరిగించుటకు అపొల్లో వారి యొద్దకు రాలేకపోయాడు (16:12). అతడు రానందుకు వారు ఆగ్రహము చెందకూడదు. కానీ అతడు ఇతర స్థలములలో పనిచేయుటకు గల అవసరతను వారు అర్థంచేసికొనవలెనని పౌలు భావించుచుండెను.

### "బలవంతులును ప్రేమగలవారునై యుండుడి"

13వ వచనంలో కొరింథీయులు అభివృద్ధి చేసికొనవలసిన నాలుగు గుణగణాలివ్వ బడినవి. వారు మెలకువగాను, నిలుకడగాను, పౌరుషముగలవారు "సాహసవంతులు" (NLT), మరియు బలవంతలై యుండవలెను.[6] NASB బైబిలులో "అప్రమత్తులై యుండుడి," "విశ్వాసములో నిలుకడగా ఉండుడి," "పౌరుషముగలవారై యుండుడి" మరియు "బలవంతులై యుండుడి" అని వ్రాయబడియున్నది. ఈ నాలుగు అభిప్రాయములు కూడ ఒకదానితో మరొకటి సంబంధము కలిగియున్నవి. వారు సిద్ధాంతము మరియు నైతిక విలువలకు సంబంధించి, వారి విశ్వాస విషయంలో కొరింథీయులు సంఘము లోపల నుండియు దానికి వెలుపల నుండియు దౌర్జన్యపూరిత దాడులను ఎదుర్కొనవలసి వచ్చినది. వారి స్వంత సహవాసముల లోపల నుండిన అబద్ధ బోధకులను ఎదుర్కొనుచునే దుర్మార్గపు పట్టణము యొక్క అన్య మతస్థుల పరిసర ప్రాంతములో వారు నిజ క్రైస్తవులై యుండుటకు

ప్రయత్నించుచుండిరి.

ఇటువంటి ప్రతికూల పరిస్థితులలో వారేం చేయాలి? వారు బలవంతులై యుండాలి! ఎలా బలవంతులౌతారు? ప్రేమలో! (14 వచనం). వారేంచేసినా, సమస్తమును ప్రేమపూర్వకముగా చేయవలెను. పౌలు, తన తుది పలుకులలో, 13వ అధ్యాయం యొక్క ప్రధాన ఇతివృత్తమును మరలా గట్టిగా సూచించుచుండెను (16:22, 24 చూడుము). శోధనను ఎదిరించుటకును తప్పులు తప్పని నిరూపించుటకును కొరింథీయులు బలవంతులైయుండవలెను, కానీ ఇదంతా కూడ వారు ప్రేమపూర్వకంగా చేయవలెను! ఒక స్థానిక సంఘమునకు ఇంతకంటే శ్రేష్ఠమైన లక్ష్యము మరొకటి ఉండనేరదు; బలవంతమైనదియు ప్రేమాపూర్వకమైనదియునైన సంఘమై యుండుటయే!

## "దైవ సేవకులను గౌరవించండి"

16:15, 16లో కొందరి పేర్లు లిఖింపబడి యున్నవి. పౌలు మొదట స్తెఫను (1:16 చూడుము) ఇంటివారి గూర్చి చెప్పుచున్నాడు. ఈ కుటుంబము "పరిశుద్ధులకు పరిచర్య చేయుటకు తమ్మును తాము అప్పగించుకొనియున్నారు" (16:15). ఇటువంటి వారికి కొరింథులోని సహోదురులు ఏమి చేయవలెనని ఎదురుచూడబడినది? వారు "విధేయులై యుండవలెను" (16:16). ఈ మాటలలో గల పౌలు భావమేమైయున్నది? ఈ సందర్భములో, వారు లోబడి యుండవలెను భావము అయియ్యుండదు.[7] దానికంటె, సహోదరులు వారిని సత్కరించుచు, వారిని గూర్చి తగు శ్రద్ధ వహించుచు, వారిని పోషించుచు, వారి అవసరములను తీర్చుచు, వారితో సహకరించుచుండవలెనని ఆయన చెప్పుచుండెను.[8]

ఆ తరువాత, పౌలు, కొరింథునుండి ఆయన యొద్దకు వచ్చిన ఫార్మూనాతు మరియు అకాయికు అను ఇంకా ఇద్దరు పురుషుల పేర్లతో కూడ స్తెఫను పేరు మరలా పేర్కొన్నాడు (16:17, 18). బహుశ, కొరింథీ సంఘము పౌలును అడిగి తెలిసికొనవలెనని వ్రాసి పంపిన ప్రశ్నలు గల ఉత్తరమును వారు పౌలు యొద్దకు తీసికొనివచ్చి యుందురు. కొరింథీయుల పక్షమున వారు చేసిన మేలును పౌలు పోల్చుకోగలిగాడు గనుక సంఘము వారిని సన్మానించవలెనని చెప్పాడు.

## "క్రైస్తవులు కలిసికట్టుగా వారిని 'బంధించు బంధమును' గుర్తించుము"

ఆయన ఉండిన సంఘ సమూహములు – ఆసియాలోని సంఘములో – కొరింథులోని ఒక్క సంఘమునకు తెలియజేయుచుండిన అభినందనములు తెలియజేయుట కొనసాగించాడు (16:19, 20). వివాహమైన దంపతుల, అకుల మరియు ప్రిస్కిల్ల మరియు వీరి గృహములో కూడుకొనుచుండిన సంఘము[9] తెలియజేయుచుండిన అభివందనములను కూడ ఆయన వారికి అంపించాడు. ఆ తరువాత, ఆయన ఎవరియొద్దనైతే ఉండెనో ఆ "సహోదరులందరి పక్షాన" కొరింథీయులకు అభివందనములు చెప్పుచున్నాడు. ఆ తరువాత, వారు ఒకరినొకరు ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరికి అభివందనములు తెలుపుకొనవలెనని వారికి తెలియజెప్పాడు. చివరిగా, కొరింథీ సంఘమునకు తన ఆత్మాభివందనమును వ్యక్తిగతంగా తెలియజెప్పుకొనుచున్నాడు.

ఇంతటి సవివరమైన సంస్కృతుల వెనుక గల సదుద్దేశమేమై యుంటుంది? ఆయన చేయగలిగినది కేవలము అదొక్కటే సభ్యతతో కూడిన ఒక సత్కార్యమనుకొని ఇటువంటి

అభివందనములను తన ప్రతికలో చేర్చాడనునది సందేహాస్పదమే. దానికి మారుగా, ఈ శుభాభివందనములను ఉపయోగించుట ద్వారా పరిశుద్ధులందరును ఒకటి అని పౌలు నిదర్శనాత్మకంగా ఉదహరించి చూపిస్తున్నాడు. వారి ఏకత్వమును అంగీకరించుటకును, క్రైస్తవులు కలిసికట్టుగా మెలగుటకు వారిని "బంధించు బంధమును" ధ్రువపర్చుటకును ప్రేమపూర్వక అభివందనములు తెలుపుకొనుట ఒక చక్కని మాధ్యమమైయుండినది. ప్రతిస్థలమందున్న సంఘ సమూహములు క్రీస్తునందు పెనవేయబడియున్నవి.

### "ప్రభువుతో సన్నిహిత సంబంధమును కలిగియుండుటకు కృషి సల్పుము"

పౌలు తన పత్రికను ముగించుచు, ప్రభువుతో ఉండవలసిన సరైన సన్నిహిత సంబంధము యొక్క అవసరతను ఆయన పునరుద్ఘాటించాడు. ప్రభువుపట్ల ప్రేమను ప్రదర్శింపనివారు శపింపబడవలసినవారైయున్నారు (16:22ఎ). ఈ విషయంలో పౌలు బహుశ అబద్ధ బోధకులను తన దృష్టిలో ఉంచుకొని యుండవచ్చును. అలాగైతే, "ప్రభువును ప్రేమింపక" సంఘములను ముక్కచెక్కలుగా చీల్చివేయుచు ప్రభువు కార్యములకు అవమానము తెచ్చు అబద్ధ బోధకుల యెడల మనము సహానుభూతి కలిగియుండకూడదని ఆయన మాటలు చెప్పుచున్నవి.

ప్రభువును ప్రేమింపని వారికి తారతమ్యముగా, పౌలు ప్రభువుని ఎంతగానో ప్రేమించాడు. ఆయన ప్రభువు యొక్క రెండవ రాకడ కొరకు ఆశతో నిరీక్షించుచుండెను; గనుకనే ఆయన "మారనాత" (16:22బి) అనగా, "ప్రభువైన యేసూ, రమ్ము!" అర్థమిచ్చు మాటలు పలుకుచున్నాడు. ఆయన ప్రభువుపట్ల కలిగియుండిన ప్రేమనుబట్టియే. యేసు క్రీస్తు యొక్క కృప కొరింథీయులతోను ఉండవలెనని ఆయన కోరుకొన్నాడు (16:23). దేవుని ప్రేమ అంటే ఏమిటో అదేమి చేయగలదో ఆయన ఎరిగి యుండినందువలననే, క్రీస్తునందుండిన కొరింథీయుల యెడల ఆయన కలిగియుండిన ప్రేమను గూర్చి అంత స్వేచ్ఛగా ఆయన మాట లాడగలిగాడు (16:24).

### సారాంశము: "ఇతరులను ప్రేమించుము"

సంఘములో అవసరమై యున్నవి లేదా … సంఘములో ఉండవలెను అని మనము చెప్పుకొనుచుండిన ఈ ఐదు అంశములు బహుశ "ప్రేమ" అను ఒకే శీర్షిక క్రిందకు చేర్చబడవచ్చును. క్రైస్తవులు ఒకరితోనొకరు ప్రేమపూర్వకముగా ప్రవర్తించవలసిన అవసరతను పౌలు అదివరకే నొక్కి వక్కాణించాడు. 16వ అధ్యాయంలో వారి ప్రేమ ప్రవహించుచుండిన దారి ఇతరుల దిశగా కూడ మళ్లింపబడవలెనని అదనంగా చేర్చాడు. "సహోదరత్వమును ప్రేమించుము, నశించుచున్నవారిని ప్రేమించుము. సత్యమును ప్రేమించుము, దేవుని సేవకులను ప్రేమించుము, వారెక్కడ నివసించుచుండినప్పటికిని క్రీస్తునందలి మీ సోదరసోదరీమణులను ప్రేమించుము. చివరిగా, ప్రభువును సర్వోచ్ఛముగా ప్రేమించుము" అని ఆయన చెప్పాడని మనము గ్రహించనగును. "ప్రేమ అనేక పాపములను కప్పును" అని పేతురు రచించాడు (1 పేతురు 4:8) – గనుక సంకటముల నెదుర్కొనుచుండిన సంఘము యెదుట, సమస్త సమస్యలకు పరిష్కారము ప్రేమయే.

## సూచనలు

[1]పత్రికలోని ఈ విభాగము "... విషయమైతే" అను మాటలతో మొదలగుచున్నది గనుక (7:1, 8:1, మరియు 12:1 పోల్చి చూడుము), చందా పోగుచేయుట గూర్చి కొరింథీయులు పౌలును ప్రశ్నించియుండుట సాధ్యమే. [2]("నిలువ చేయవలెను"; *KJV*) ఈ మాటలను కొందరు వ్యాఖ్యాన గ్రంథకర్తలు దృష్టిలో, అందరు కలిసి సమిష్టిగా పోగుచేయుట కాదు గాని ఎవరికి వారు వ్యక్తిగతముగ పోగుచేయుచు నిలవ ఉంచవలెనను అంతర్భావము వ్యక్తముచేయుచున్నవి. ఏదిఏమైనా, వారమునకొకసారి చందా బహిరంగముగా పోగుచేయబడినదను అర్థమును ఈ వాక్యభాగములోని రెండు లక్షణాలు సూచించుచున్నవి: (1) ప్రతి ఒక్కరు వారి వారి నిధిని నిలువ చేయుటకు వారములోని ఒక నిర్దిష్టమైన దినమును నియమించుట మరియు (2) వారు చేయుచుండినట్లుగానే, ప్రతి ఒక్కడు తన సొమ్మును తన పొదుపు ఖాతాలో నిలువ చేసినట్లయితే, పౌలు వారి యొద్దకు వచ్చినప్పుడు ఎలాగైనా చందా పోగుచేయబడవలెనను వాస్తవము, చందా అందరి యొద్ద బహిరంగముగా పోగుచేయబడినదని స్పష్టముగా చెప్పుచున్నవి – అయితే ఈ అభిప్రాయము ప్రజల్లో ఉండకూడదని పౌలు ఆశించాడు. [3]వాస్తమునకు, పౌలు యెరూషలేమునకు వెళ్లుచు మార్గములో ఎట్టకేలకు కొరింథులో మూడు మాసములు గడిపాడు; మాసిదోనియా నుండి ఆయన గ్రీసునకును కొరింథునకును వెళ్లాడు (అపొస్తలుల కార్యములు 20:1–3). యెరూషలేములోని విశ్వాసుల నిమిత్తమైన చందాను తీసికొని వెళ్లుటకు ఆయన నానావిధ అన్య జనుల సంఘముల ప్రతినిధుల సమేతంగా కూడ వెళ్ళాడు (అపొస్తలుల కార్యములు 20:4). [4]యూదులు మహోత్సవముగా జరుపుకొను గొప్ప పండుగలలో "పెంతెకొస్తు" ఒకటి, అది పస్కా పండుగలలో ఒకటి, అది పస్కా పండుగకు 50 రోజుల తరువాత వచ్చును కాబట్టి ఏప్రిల్ – జూన్ మాసములలో జరిపించుకొనబడును. [5]పౌలుకు అందుబాటులో ఉండిన అవకాశములు మరియు ఎఫెస్సులో ఆయనను ఎదరించినవారి గూర్చిన చారిత్రాత్మక వివరము కొరకు అపొస్తలుల కార్యములు 18–20 అధ్యాయములు చూడుము. [6]13 మరియు 14 వచనములు – "ఆచరణ్మాక అంశములకు సంబంధించిన సామాన్యమైన, సూటియైన, మరియు తరుచుగా సాంప్రదాయబద్ధమైన సలహా" (Martin L. Soards, *1 Corinthians,* New International Biblical Commentary [Peabody, Mass.: Hendrickson Publishers, 1999], 362). [7]అట్లయినప్పటికిని "విధేయులై యుండుట" (*hupotasso*) అనుదానికి వాడబడిన పదము సంఘ సభ్యులు నాయకులకు లోబడవలెనని చెప్పుటకు క్రొత్త నిబంధనలో మరొకచోట వాడబడిన అదే పదమై యున్నది. [8]ఎఫెస్సీయులకు 5:21లో క్రైస్తవులందరును "ఒకరినొకరు లోబడి (గ్రీకులో అదే పదము) యుండవలెను" అని వారికి తెలియజెప్పబడినది. [9]"అకుల మరియు ప్రిస్కిల్ల కొరింథీయులకు తెలిసినవారే మరియు వారు ఎఫెస్సుకు వెళ్లి అక్కడ ఉంటున్నారని కూడ తెలియును (అపొస్తలుల కార్యములు 18:2–3, 1, 24–27)" (Craig Keenet, *The IVP Bible Background Commentary–New Testament* [Downers Grove, Ill.: InterVarsity Press, 1993], 490).